కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -194 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 26-07-2026 ఆదివారం పేజీలు : 4

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

## రిజైన్ లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు

యువత కోసమే నిర్ణయం

మోడీకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

ప్రజాస్వామ్యం గెలిచిందన్న సీజేపీ

36 రోజుల ఉద్యమ ఫలితం

చర్చలకు ముందే సంచలనం



2 లో

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో యువత ఆందోళలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చింది. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఎట్టకేలకు రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోడీకి పంపించారు. మరో గంటలో కేంద్ర ప్రభుత్వంతో సీజేపీ ప్రతినిధుల మూడో విడత చర్చలు జరిగే గంటకు ముందు ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది.

వ్యక్తిగత ప్రతిష్టకు పోవడం లేదు:

రాజీనామా సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ ఓ లేఖను తన సోషల్ మీడియా వేదిగా విడుదల చేశారు. గత 10 రోజులుగా జరుగుతున్న పరిణామాల తనను బాధించాయని నేను వ్యక్తిగత ప్రతిష్టకు పోవడం లేదని ఈ లేఖలో పేర్కొన్నారు.

# కీసరలో దారుణ ఘటన

మైనర్‌పై లైంగిక దాడి కేసు

ముగ్గురు బంధువులపై కేసు నమోదు

ఒకరు అరెస్ట్.. ఇద్దరు పరారీ


ప్రత్యేక బృందాలతో గాలింపు

బాధిత బాలికకు వైద్య పరీక్షలు

పోక్సో చట్టం కింద దర్యాప్తు

2 లో

# 44.89 లక్షల అడ్రస్‌లేని ఓట్లు



2 లో

సర్ నివేదికలో సంచలన వివరాలు

అనర్హ ఓట్లపై ఈసీ ఫోకస్

డూప్లికేట్ ఓట్ల గుర్తింపు పూర్తి

జూలై 31న డ్రాఫ్ట్ జాబితా

ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన

పారదర్శక ఓటరు జాబితాకు చర్యలు

# వరి కాదు.. మెట్ట పంటలే మేలు

వరి సాగు మానాలన్న చంద్రబాబు

ఎల్‌నినోపై రైతులకు హెచ్చరిక

పండ్లు, కూరగాయల సాగుకే ప్రాధాన్యం

సీడ్ బాల్స్‌తో ప్రకృతి సేద్యం

రాయలసీమ హార్టికల్చర్ హబ్ లక్ష్యం

బంగారం పండించే బాధ్యత మాది

2 లో

# ముగిసిన కేంద్ర చర్చలు

సీజేపీకి కీలక హామీలు

మూడు డిమాండ్లపై అంగీకారం

కేసుల ఎత్తివేతకు గ్రీన్‌సిగ్నల్

బాధిత కుటుంబాలకు పరిహారం

ధర్మేంద్ర రాజీనామా తొలి విజయం

ఆందోళనలకు అధికారిక ముగింపు



2 లో

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యార్థులతో కలిసి 36 రోజులపాటు ఆందోళనలు చేసింది సీజేపీ. ఎట్టకేలక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విజయం సాధించిన సీజేపీ ప్రతినిధులు.. మూడోసారి కేంద్రంతో భేటీ అయ్యారు. కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ లతో సీజేపీ ప్రతినిధులు ఆశుతోష్, సౌరవ్ దాస్ భేటీ అయ్యారు. అనంతరం భేటీలో చర్చించిన అంశాలను ఇరు పక్షాలు మీడియాకు వెల్లడించాయి.

# గోదావరి నీటిపై రైతులకు భరోసా

ఎల్‌నినోతో గోదావరి ఇన్‌ఫ్లో పతనం

70 ఏళ్లలో ఎన్నడూలేని నీటి కొరత

డెల్టా ఖరీఫ్‌కు నీటి భరోసా

మరో 80 టీఎంసీల సర్దుబాటు

తాగునీటికే తొలి ప్రాధాన్యం స్పష్టం

మెట్ట ప్రాంతాలకు సాగునీరు కష్టమే

2 లో

# ఆందోళనలకు సీజేపీ ముగింపు



2 లో

# ఢిల్లీలో తిరిగి తెరుచుకుంటున్న మెట్రో స్టేషన్లు

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఢిల్లీలోని మెట్రో స్టేషన్‌లు ఒక్కొక్కటిగా తిరిగి తెరుచుకుంటున్నాయి. ఢిల్లీలోని మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్లు ఇప్పటికే ప్రారంభించారు. జంతర్ మంతర్ నిరసనల నేపథ్యంలో భద్రతా కారణాలతో ఎంట్రీ గేట్లను డీఎంఆర్‌సీ మూసివేసింది. ఇప్పుడు విద్యార్థులు తిరిగి వెళ్లేందుకు తెరుస్తున్నారు.

2 లో



# వానల లోటు ఎల్‌నినో వేటు!



మార్చి వరకు ఎల్‌నినో ఎఫెక్ట్!

ఆగస్టు-సెప్టెంబరులో పెరగనున్న వేడి

తాగునీటి కొరతపై హెచ్చరికలు

సాగునీటి సంక్షోభం.. రైతులకు దెబ్బ

విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి!

లోటు వర్షాలతో దిగుబడిపై ప్రభావం

రూ.498 కోట్లతో సూక్ష్మసేద్య ప్రణాళిక

2.38 లక్షల ఎకరాల్లో బిందుసేద్యం

రైతులకు 90% వరకు సబ్సిడీ

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై ఎక్కువగా ఉండనుందని, ఇప్పటికే నెలకొన్న లోటు వర్షపాతం దీనికి అద్దం పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వర్షాకాలమే కాకుండా మరికొన్ని నెలలపాటు దీని ప్రభావం కొనసాగనుందని అంటున్నారు. ఈ మేరకు ఇన్‌కాయిస్, ఐఎండీ-పుణె సంస్థలు ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన నివేదికల్లో పలు కీలక వివరాలను వెల్లడించాయి. సెప్టెంబరుతో వానాకాలం ముగిసినప్పటికీ వచ్చే ఏడాది మార్చి నెల వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ స్పష్టం చేసింది. తాజా అంచనాల ప్రకారం అక్టోబరు, డిసెంబరు మాసాల్లో ఇది మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

మిగతాది 2 లో..

# ఢిల్లీకి మహారాష్ట్ర అగ్రనేతలు

వేగంగా మారుతున్న రాజకీయం

హైకమాండ్ అత్యవసర సమావేశం

మంత్రివర్గ మార్పుల చర్చ

ధర్మేంద్ర రాజీనామా ప్రభావం

బీజేపీలో ఉత్కంఠ రాజకీయాలు



2 లో

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణలు, విద్యావ్యవస్థ సంస్కరణలపై జంతర్ మంతర్ సహా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు సీజేపీ నేతృత్వంలో చేపట్టిన తీవ్ర నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదావికి రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపినట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. నీట్ పరిణామాలపై దేశంలో చెలరేగిన ఆందోళనల దృష్ట్యా, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాన్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో మళ్లీ చిచ్చు

సామేల్ సంచలన వ్యాఖ్యలు

రాజగోపాల్‌పై తీవ్ర విమర్శలు

నా కాడరే గెలిపించింది

మంత్రి పర్యటనపై ఆగ్రహం

మునుగోడు అభివృద్ధిపై ప్రశ్నలు

కోమటిరెడ్డి బ్రదర్స్ టార్గెట్



2 లో

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో వరుస వివాదాలు సంచలనంగా మారాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోమటిరెడ్డి బ్రదర్స్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని తన కాడర్ కార్యకర్తలే గెలిపించారని, ఇప్పుడు తన కాడర్ బాద పడుతుందన్నారు. తనకు ఏఐసీసీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, రాజగోపాల్ రెడ్డి ఇవ్వలేదని తీవ్ర స్థాయి విమర్శలు చేశారు. అలాగే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంటే ముందే తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని చెప్పారు.

# ఆందోళనలకు సీజేపీ ముగింపు



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** సీజేపీతో కేంద్రం చర్చలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. నీట్ పేపర్ లీకేజీపై 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులతో కలిసి నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సీజేపీ తమ ఆందోళనలు విరమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కేంద్రంతో పలు దఫాలుగా సీజేపీ బృందం చర్చలు జరపగా.. తమ ప్రధాన డిమాండ్లను వివరించింది. వాటిలో మొదటిదైనా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ నెరవేరింది. శనివారం మధ్యాహ్నం.. అనూహ్యంగా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధానికి పంపారు. అలాగే నీట్ లీకేజీ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం, విద్యార్థులపై నమోదు చేసిన అన్ని కేసుల్ని ఎత్తివేయడం డిమాండ్లు కూడా నెరవేరడంతో సీజేపీ ఆందోళనలు విరమిస్తున్నట్లు సభ్యుడు ఆశుతోష్ వెల్లడించారు. తమ ఆందోళనలు విరమించి వెనక్కి వెళ్తున్నట్లు ప్రకటించారు. కాగా.. కాసేపట్లో కేంద్రంతో సీజేపీ మరోమారు చర్చలు జరపాల్సి ఉండగా.. తమ డిమాండ్లన్నీ నెరవేరడంపై సీజేపీ టీమ్ హర్షం వ్యక్తం చేసింది. ధర్మేంద్రప్రధాన్ రాజీనామాతో జంతర్ మంతర్ వద్ద కోలాహలం నెలకొంది. విద్యార్థులంతా చప్పట్లు కొడుతూ సంబరాలు చేసుకున్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా...రిజైన్ లేఖలో కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి




దేశ యువతను గందరగోళంలోకి చిక్కుకోనివ్వనని , విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మనస్తాం కలిగించాయన్నారు. నేను ఎప్పుడూ నా బాధ్యతల నుంచి తప్పించుకోలేదని, యువ శక్తే ఈ దేశం అసలైన శక్తి అన్నారు. యువత భవిష్యత్ కోసమే రాజీనామా చేశానని దేశ విద్రోహ శక్తులకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. యువత తమ చదువు కోసమే సమయం కేటాయించాలని మంత్రిగా ఇన్నాళ్లు నాకు అవకాశం కల్పించిన మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సేవకు నా అత్యున్నత ప్రాధాన్యత అన్నారు. నీట్ అక్రమాలు వెలుగులోకి రాగానే సీబీఐ విచారణకు ఆదేశించామని విజయవతంగా నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించామన్నారు.

కేంద్రానికి మా సత్తా చూపించాం:

ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామాపై సీజేపీ స్పందించింది. ప్రజాస్వామ్యం గెలిచింది. కాక్రోచ్?లు గెలిచారు అని ఎక్స్ వేదికగా పేర్కొంది. కేంద్రానికి మా సత్తా ఏంటో చూపించామని పేర్కొంది. కాగా నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని సీజేపీ నేతృత్వంలో యువత ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 36 రోజులుగా నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్ చుక్ ను పోలీసులు ఆసుపత్రికి తరలించడం, ఈ నెల 20వ తేదీన సీజేపీ ఇచ్చిన చలో సంసద్ పిలుపు సందర్భంగా నిరసనకారులపై పోలీసులు లాఠీ చార్జి, బాష్పవాయు ప్రయోగించడంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. విద్యార్థులపై పోలీసుల దాడికి నిరసనగా ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలుగా సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరుపగా శనివారం మూడో విడత చర్చలు జరగాల్సి ఉంది. ఇంతలోనే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.

# 44.89 లక్షల అడ్రస్‌లేని ఓట్లు



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఏపీ ఓటర్ల జాబితాలో సవరణలు, పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఎన్నికల సంఘం తాజాగా సర్ నివేదికను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ సమగ్ర పరిశీలనలో భారీ సంఖ్యలో అనర్హత ఓట్లు ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా ఎలాంటి చిరునామా లేని ఓట్లు ఏకంగా 44.89 లక్షలు ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. మరణించినప్పటికీ ఇంకా ఓటర్ల జాబితాలో కొనసాగుతున్న వారి ఓట్లు 15.22 లక్షలుగా అధికారులు గుర్తించారు. అలాగే ఉపాధి, ఉద్యోగాలరీత్యా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు 14.43 లక్షలు ఉన్నట్లు ఈ సర్వే ద్వారా తేలింది. వీటితో పాటు ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నట్లు 7.37 లక్షల డ్యూప్లికేట్ ఓట్లను కూడా గుర్తించారు. ఈ తప్పులన్నింటినీ సరిదిద్దే ప్రక్రియలో భాగంగా ఈ నెల 31న నూతన ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేయనున్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పులకు త్వరలోనే తగిన అవకాశం కల్పించనున్నారు.

# కీసరలో దారుణ ఘటన




**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఓ దారుణ ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. అమ్మాయిపై సొంత ఇద్దరు అన్నలు, మేన మామ లైంగిక దాడి కి పాల్పడిన ఘటన కీసర పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. చిన్నారి తండ్రికి ఇద్దరు భార్యలు పెద్ద భార్యకు ఇద్దరు కుమారులు చిన్న భార్యకు ఒక్కతే కూతురు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో చిన్నారిపై లైంగిక దాడి చేశారు.ఈది చూసిన మేన మామ పిల్లల్ని మందలించాల్సింది పోయే తనుకూడా చిన్నారిపై లైంగిక దాడి చేశాడు.ఈ విషయంపై గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న చిన్నారి పక్కన ఉన్న వారికి చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం చీకటి మామిడి లోని ప్రభుత్వ హాస్టల్‌లో 6వ తరగతి చదువుతుంది.

ఈ కేసులో ఒక నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు మహారాష్ట్రలో ఉన్నట్లు కీసర సీఐ అనంజనేయులు తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం బాధిత చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహించి,చట్టపరమైన అన్ని చర్యలు చేపట్టారు. నిమ్మబోలియ అడ్డలోని జోనల్ హోంలో చిన్నారిని చేర్పించారు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోందని, పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అనంజనేయులు తెలిపారు.చిన్నారులపై జరిగే లైంగిక నేరాల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# ఢిల్లీకి మహారాష్ట్ర అగ్రనేతలు

మొదటి పేజీ తరువాయి

ఈ ఆందోళనలను విద్రోహ శక్తులు లేదా స్వార్థ ప్రయోజనాలు ఆశించేవారు దుర్వినియోగం చేయకూడదనే ఉద్దేశంతోనే పక్కకు తప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, రానున్న కాలంలో ఇలాంటి లీకేజీలు జరగకుండా ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేలా కఠినమైన యాంటీ-పేపర్ లీక్ చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా సన్నాహాలు చేస్తోంది.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పరిణామం కేంద్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకే కాక, ఇతర రాష్ట్రాల రాజకీయాలపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలోనే బిజెపి అధిష్టానం అత్యవసర పిలుపు మేరకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే సహా పలువురు కీలక నేతలు హుటాహుటిన ఢిల్లీకి చేరుకుంటున్నారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ వేగవంతం కానుందనే ప్రచారంతో పాటు, వివిధ రాష్ట్రాల రాజకీయ వ్యూహాలు, మిత్రపక్షాల సర్దుబాట్లపై చర్చించేందుకే ఈ అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని అధిష్టానం పెద్దల వరుస భేటీలతో ప్రస్తుతం దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

# నిరసనలపై పోలీసుల ఉక్కుపాదం



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. కాగా ఈ నిరసనలపై పోలీసు వర్గాలు కీలక సమాచారం అందించాయి. ఈ నిరసనల్లో ఇప్పటి వరకు 130 మంది పోలీసు సిబ్బంది గాయపడినట్లు తెలిపారు. అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 15ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయని పేర్కొన్నారు. మరోవైపు, నిరసనల్లో సుమారు 65 మంది విద్యార్థులు కూడా గాయపడినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

జంతర్ మంతర్ వద్ద, చుట్టుపక్కల సగటున 10,000 మంది ప్రజలు ఉన్నారని, అక్కడ 3000 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు వివరించారు. జంతర్ మంతర్ వద్దకు వచ్చే సంఘ వ్యతిరేక శక్తులను గుర్తించడానికి ఢిల్లీ పోలీసులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాల సహాయం తీసుకుంటున్నారు. ఈ సాంకేతికత ద్వారా ఇప్పటివరకు క్రిమినల్ రికార్డులు కలిగి ఉండి జంతర్ మంతర్ వద్దకు వచ్చిన 2000 మందికి పైగా వ్యక్తులను పోలీసులు గుర్తించినట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# గోదావరి నీటిపై రైతులకు భరోసా



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఎల్‌నినో ప్రభావంతో గోదావరి నదిలో ఇన్‌ఫ్లో బాగా తగ్గిపోయిందని జలవనరుల శాఖ ఈఎన్‌సీ నరసింహమూర్తి వెల్లడించారు. గత 70 ఏళ్లలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఎన్నడూ లేని స్థాయిలో ప్రస్తుత నీటి కొరత ఏర్పడిందన్నారు. గోదావరి జిల్లాల్లో ఏకంగా 71 శాతం మేర వర్షపాతం లోటు ఉందన్నారు. అయితే, గోదావరి డెల్టా పరిధిలో ఖరీఫ్ పంటకు సాగునీటి ఢోకా ఉండదని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. ఇప్పటికే డెల్టాకు 14,700 క్యూసెక్కుల చొప్పున 50 టీఎంసీల నీటిని అందించామని, ఖరీఫ్‌కు అవసరమైన మరో 80 టీఎంసీలను లభ్యంగా ఉన్న నీటి నిల్వల ద్వారా సర్దుబాటు చేస్తామని స్పష్టం చేశారు.

తాగునీటికే మా తొలి ప్రాధాన్యం

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈఎన్‌సీ తెలిపారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా మెట్ట ప్రాంతాల్లో వరి సాగుకు నీరు అందించలేమని తేల్చి చెప్పారు. విశాఖ, కాకినాడ జిల్లాల తాగునీటి అవసరాలు తీర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అలాగే, కృష్ణా డెల్టాలో నెలకొన్న నీటి కొరతను అధిగమించేందుకు సైతం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# కాంగ్రెస్‌లో మళ్లీ చిచ్చు

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో వరుస వివాదాలు సంచలనంగా మారాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోమటిరెడ్డి బ్రదర్స్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి ని తన కాడర్ కార్యకర్తలే గెలిపించారని, ఇప్పుడు తన కాడర్ బాధ పడుతుందన్నారు. తనకు ఏఐసీసీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, రాజగోపాల్ రెడ్డి ఇవ్వలేదని తీవ్ర స్థాయి విమర్శలు చేశారు. అలాగే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంటే ముందే తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని ఈ సందర్భంగా మందుల సామేల్ చెప్పుకొచ్చారు. నా నియోజకవర్గానికి చెప్పకుండా మంత్రి వెంకట్ రెడ్డి వచ్చారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోమటిరెడ్డి బ్రదర్స్ పై హాట్ కామెంట్స్ చేశారు.

ఇదిలా ఉంటే శుక్రవారం జరిగిన ఓ మీడియా సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఫైర్ అయ్యారు. నల్గొండ జిల్లా మీ రాజ్యం అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తమ గురించి ఎందుకు హీనంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. వీరేశం 60వేల మెజారిటీతో, తాను 50వేల మెజారిటీతో గెలిచామని చెప్పారు. మీ దగ్గర మేము చేతులు చాచి గెలవలేదని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాలు బాగాలేవు అని అంటున్నాడు.. ముందు ఆయన మునుగోడు పరిస్థితిని చూసుకోవాలన్నారు. మునుగోడులో అభివృద్ధి జరగలేదు, పరిస్థితి బాగాలేదని తనకు కూడా రిపోర్ట్ వచ్చిందన్నారు.

# వానల లోటు.. ఎల్‌నినో వేటు !

మొదటి పేజీ తరువాయి

ఎల్‌నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని చెప్పారు. ఫలితంగా విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందన్నారు. మరోవైపు సాగు, తాగునీటి లోటు ఏర్పడి పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. ఇది రైతులను ఆర్థికంగా నష్టపరిచే ప్రమాదం ఉండగా.. రైతు కూలీల ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పును ముందస్తుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా సూక్ష్మసేద్యం ద్వారా నీటిని పొదుపు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం 2026-27 సంవత్సరంలో 2,38,750 ఎకరాల భూమిలో బిందుసేద్యం ఏర్పాటు చేసేందుకు రూ.498 కోట్లను వెచ్చించేలా సమగ్ర ప్రణాళికను రూపొందించింది. ఉద్యానశాఖ ద్వారా ఇప్పటికే ఆర్థికశాఖకు నిధుల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించారు.

ఈ రాయితీ పథకం కింద ఆయిల్‌పామ్, కూరగాయలు, మిర్చి, మక్కలు, కంది, పసుపు, సుగంధ ద్రవ్యాలు, ఉద్యాన, గులాబీ, మల్బరీ, మల్లె తోటల సాగుకు బిందు, తుంపర సేద్య పరికరాలను అందజేస్తారు. ఈ రాయితీలు వర్గాల వారీగా వర్తింపజేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం మేర రాయితీని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ముగిసిన కేంద్ర చర్చలు



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యార్థులతో కలిసి 36 రోజులపాటు ఆందోళనలు చేసింది సీజేపీ. ఎట్టకేలక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విజయం సాధించిన సీజేపీ ప్రతినిధులు.. మూడోసారి కేంద్రంతో భేటీ అయ్యారు. కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ లతో సీజేపీ ప్రతినిధులు ఆశుతోష్, సౌరవ్ దాస్ భేటీ అయ్యారు. అనంతరం భేటీలో చర్చించిన అంశాలను ఇరు పక్షాలు మీడియాకు వెల్లడించాయి.

కేంద్రాన్ని ప్రధానంగా మూడు డిమాండ్ చేశామని, వాటిలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఇప్పటికే విజయం సాధించామని ఆశుతోష్ పేర్కొన్నారు. అలాగే నిరసనకారులపై ఢిల్లీలోనే కాకుండా.. దేశవ్యాప్తంగా నమోదైన కేసుల్ని కొట్టివేయడంతో పాటు భవిష్యత్ లోనూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని కోరామని తెలిపారు. నీట్ లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న 21 విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరామన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని ఆశుతోష్ వెల్లడించారు. కేసుల్ని ఎత్తివేసి, త్వరలోనే ఎక్స్ గ్రేషియా ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించిందని, డిమాండ్లపై మంగళవారంలోగా లిఖితపూర్వక హామీకి కేంద్రం అంగీకారం తెలిపిందని వివరించారు. వీటిలో ధర్మేంద్ర రాజీనామానే తమ మొదటి గెలుపన్నారు. కేంద్రం విజ్ఞప్తితో ఆందోళనలు విరమిస్తున్నామని తెలిపారు.

అనంతరం జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసుల్ని ఎత్తివేస్తామని తెలిపారు. అలాగే నిబంధనలకు లోబడి.. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# వరి సాగుకు గుడ్‌బై



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** వరి పంట మానేయాలని రాష్ట్ర ప్రజలందికీ కర్నూలు జిల్లా ఆలూరు నుంచి విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. వరి ధాన్యంలో ఆదాయం రాదని, ప్రపంచం మొత్తం ఆహారపు అలవాట్లు మారాయని ఆయన తెలిపారు. మారిన ఆహారపు అలవాట్లను రైతాంగమూ అర్థం చేసుకోవాలన్నారు. ఎల్‌నినో ప్రభావంత వల్ల ఈ సంవత్సరం ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీళ్లు సమర్థవంతంగా ఉపయోగించుకుంటామని తెలిపిన చంద్రబాబు భూగర్భ జలాలు ఉంటే ఏదైనా మెట్ట పైర్లు వేయాలని, రూ.10 వస్తాయని పిలుపునిచ్చారు. ముందు పళ్ళు, కూరగాయలు ఉండే పంటల్ని కాపాడుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఎప్పుడు వర్షం పడినా..

ఆ తర్వాత ప్రకృతి సేద్యానికి వెళ్లాలని రైతులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆరు నెలల్లో ఎప్పుడు వర్షం పడినా మొలకలు వచ్చేలా సీడ్ బాల్స్‌ను వేయాలన్నారు. మొలకల వల్ల కనీసం పశువులకు గండి అయినా వస్తుందని తెలిపారు. రెండు, మూడు వర్షాలు పడితే పంట వస్తుందని తెలిపారు. భూమి సారం కూడా పెరుగుతుందన్నారు. సీడ్ బాల్స్ ఖర్చును కూడా అవసరమైతే ప్రభుత్వమే పెట్టుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉత్పత్తి నుంచి పండ్లు రాయలసీమ నుంచే వస్తున్నాయని తెలిపారు. రాయలసీమ భూముల్లో బంగారం పండించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## 'విద్యాశాఖ మంత్రిగా ఉండటం అంత ఈజీ కాదు'.. కొత్త చర్చకు దారితీసిన పురందేశ్వరి ట్వీట్



**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన పరిణామంపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు ఆమె చేసిన ఒక సుధీర్ఘ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనూ. సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేయడాన్ని తాము గౌరవిస్తున్నామని పురందేశ్వరి తెలిపారు. విద్యార్థి ఉద్యమాలు, ప్రజా జీవితంతో ఆయనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆమె గుర్తుచేశారు. రాజకీయ ప్రయాణంలో యువత ఆశలు, ఆకాంక్షలతో ఇంతటి సన్నిహిత సంబంధాన్ని కొనసాగించిన నాయకులు చాలా తక్కువ మంది ఉంటారని కొనియాడారు. భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆయన పదవీకాలంలో పూర్తి అంకితభావంతో పనిచేశారని, స్పష్టమైన లక్ష్యంతో విధులు నిర్వర్తించారనడంలో సందేహం లేదని పేర్కొన్నారు.

చర్చనీయాంశంగా మారిన వ్యాఖ్యలు..

అయితే, ఆమె తన ట్వీట్‌లో విద్యా వ్యవస్థ, నాయకత్వంపై ఆమె చేసిన కొన్ని కీలక వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. "విద్యా రంగంలో నాయకత్వం వహించడం ఎప్పుడూ అంత సులభం కాదు. లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతూ, పరస్పర విరుద్ధమైన డిమాండ్లను సమతుల్యం చేయడం అత్యంత అవసరం. ధర్మేంద్ర ప్రధాన్ ఈ బాధ్యతను పట్టుదలతో నిర్వహించారు. ఆయన ఈ దశ నుంచి నిష్క్రమిస్తున్న సమయంలో.. భారతదేశంలో విద్య యొక్క భవిష్యత్తుపై ఒక ముఖ్యమైన చర్చను మిగిల్చి వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ చర్చ మరింత ముమ్మరం కానుంది." అని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో భవిష్యత్తు సవాళ్లు, పరస్పర విరుద్ధమైన డిమాండ్ల గురించి పురందేశ్వరి ప్రస్తావించడం పెద్ద చర్చకు దారి తీస్తోంది. వచ్చే ధర్మేంద్ర ప్రధాన్ తర్వాత ఆ బాధ్యతలు చేపట్టే వారిని ఆలోచనలో పడేసేలా ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేశంలో విద్యా రంగానికి రాబోయే రోజుల్లో ఎలాంటి దిశానిర్దేశం అవసరమనే దానిపై ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి.

## ఢిల్లీలో తిరిగి తెరుచుకుంటున్న మెట్రో స్టేషన్లు

**న్యూస్ డెస్క్, 25 జూలై (బి.యన్.యస్):** కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఢిల్లీలోని మెట్రో స్టేషన్‌లు ఒక్కొక్కటిగా తిరిగి తెరుచుకుంటున్నాయి. ఢిల్లీలోని మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్లు ఇప్పటికే ప్రారంభించారు. జంతర్ మంతర్ నిరసనల నేపథ్యంలో భద్రతా కారణాలతో ఎంట్రీ గేట్లను డీఎంఆర్‌సీ మూసివేసింది. ఇప్పుడు విద్యార్థులు తిరిగి వెళ్లేందుకు తెరుస్తున్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఆంక్షలు మాత్రం అమలులో ఉంటాయని డీఎంఆర్సీ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే జంతర్ మంతర్ వద్ద నిరసనలకు కేవలం ఢిల్లీలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం విద్యార్థులు వచ్చారు. కొందరు విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులు సైతం స్వాదేశానికి చేరుకుని ఢిల్లీ ఆందోళనల్లో పాల్గొని నీట్ విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. ప్రతిరోజు వేల సంఖ్యలో విద్యార్థులు రావడంతో భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మెట్రోపై ఆంక్షలు విధించింది. ఇక ఇప్పుడు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థులు చల్లబడ్డారు. ప్రస్తుతం సీజేపీ ప్రతినిధులు కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు. చర్చల అనంతరం నిరసన పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించే అవకాశం ఉంది.

# మండపేటలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు...

## భక్తిశ్రద్ధలతో స్వామి వారి సుప్రభాత సేవలు.... ఆలయం వద్ద పోలీసు లు ప్రత్యేక బందోబస్తు.....



మండపేట (బీఎన్ఎస్) జూలై :25ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా మండపేటలో వేంచేసియున్న శ్రీ భూనీళా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.వేకువజామునే స్వామి వారికి విశేష పూజలు, తొలిహారతి, సుప్రభాత సేవలు అర్చకులు నిర్వహించారు. ఏకాదశి నుండి శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళతారని, చాతుర్మాస దీక్షలు ప్రారంభమవుతాయని అర్చకులు తెలిపారు. హిందూ సంప్రదాయంలో ఏకాదశి తిధికి ఎంతో విశిష్టత ఉందని, ఏకాదశి ఉపవాసం, జాగరణ, విష్ణుసహస్రనామ పారాయణ, భాగవత పఠనం చేయడం వల్ల సకల పాపాలు నశిస్తాయని భక్తులు విశ్వసిస్తారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తిరునామం పెట్టారు. ప్రసాద వితరణ కార్యక్రమాన్ని రౌతు తౌడియ్య, బంగారయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆనందనిలయంలో ఆమంచి సుబ్రమణ్యం అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. అనంతరం మహిళా భజన మండలి సభ్యులు విష్ణు సహస్రనామాలు పాడారు.

# పెంచలకోనలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

## శేషపాన్పు పై యోగ నిద్రలో నృసింహుని అనుగ్రహం



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):– ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం పెంచలకోనలో తొలి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరుగుతున్నాయి! ? శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం... 'గోవిందా.. నరసింహా..' అనే భక్తజన నామస్మరణతో, హరినామ స్మరణతో మారుమోగిపోతోంది. పవిత్రమైన ఈ శయన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పెంచల లక్ష్మీనరసింహస్వామివారికి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ విశేష అభిషేకాలు, దివ్యాంబరాల అలంకరణలు నిర్వహించారు.

రకరకాల అరుదైన సుగంధ పరిమళ పుష్పాలతో స్వామి, అమ్మవార్లను గాజుల, పూల అలంకరణలో దివ్యమంగళ రూపంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ దివ్య రూపాన్ని తిలకించిన భక్తులు మైమరచిపోతున్నారు.

ఇక పవిత్ర పర్వదినం సందర్భంగా ఆలయ ఉప కమిషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి లోటూ రాకుండా సకల ఏర్పాట్లు పక్కాగా చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది భక్తజనానికి ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి వసతి, అన్నప్రసాద వితరణ సౌకర్యాలను అత్యంత శ్రద్ధతో ఏర్పాటు చేశారు.? తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తజనంతో పెంచలకోన గిరులు భక్తిపారవశ్యంలో మునిగితేలుతున్నాయి! కొండల నడుమ ప్రకృతి ఒడిలో కాసుల పెంచలయ్య నామస్మరణ ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపుతోంది!

# మడికి గ్రామానికి అంతర్జాతీయ క్రీడా గౌరవం -- ఇండియా అండర్-15 గోల్ షాట్ బాల్ జట్టుకు ఎంపికైన ఉండ్రాసపు విలియం కేరీ

## హిందుస్థాన్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి విలియం కేరీకి అరుదైన అవకాశం -- భూటాన్‌తో జరిగే అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున తొలి మ్యాచ్



ఆలమూరు (బీఎన్ఎస్) జూలై :25 కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఉండ్రాసపు సుందర విజయ్ -- దంపతుల కుమారుడు ఉండ్రాసపు విలియం కేరీ భారత క్రీడా రంగంలో అరుదైన ఘనత సాధించాడు. హిందుస్థాన్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విలియం కేరీ, భారత అండర్-15 గోల్ షాట్ బాల్ జట్టుకు ఎంపికై తన ప్రతిభను చాటుకున్నాడు.ఇటీవల గోల్ షాట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన అధికారిక జాబితాలో విలియం కేరీ పేరు చోటు చేసుకుంది. భారత్ తరఫున భూటాన్‌తో జరిగే ఇంటర్నేషనల్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్--2026లో ఆగస్టు 24వ తేదీన జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నాడు. ఇదే అతని తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం.

చిన్న వయస్సులోనే క్రమశిక్షణతో సాధన చేస్తూ జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన విలియం కేరీ విజయం మడికి గ్రామానికి, కోనసీమ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. అతని కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా విలియం కేరీకి గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేస్తూ, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి విజయాన్ని అందించాలని ఆకాంక్షించారు. భారత జెండాను మరింత ఎత్తుకు ఎగరవేసి స్వర్ణ పతకం సాధించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# పొలతల శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానానికి 100 కోట్ల మాస్టర్ ప్లాన్

బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 25: కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రి మండలం, గంగనపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పొలతల శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధికి 100 కోట్ల అంచనా వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించారు. శ్రీవత్స కన్సల్టెన్సీ రాజమండ్రి ఆధ్వర్యంలో రూపొందించిన ఈ ప్రణాళికను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్, ఆలయ చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి పరిశీలించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా పేరొందిన పొలతల శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని భవిష్యత్తులో శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించేందుకు, ఆలయ ప్రాచీన వైభవాన్ని కాపాడుతూ సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తొలిదశలో 25 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో విశాలమైన రాజగోపురం, యాత్రికుల వసతి గృహాలు, అన్నదాన భవనం, క్యూ కాంప్లెక్స్, పార్కింగ్ స్థలం, ఉద్యానవనాలు, తాగునీటి సదుపాయం, ఆధునిక పారిశుధ్య వ్యవస్థ, రహదారుల విస్తరణ, విద్యుద్దీకరణ, ఆధ్యాత్మిక వాతావరణానికి అనుగుణంగా ఆలయ పరిసరాల సుందరీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పించినట్లు వెల్లడించారు.

దేవస్థానం కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని చెప్పారు. ప్రతి అభివృద్ధి పనిని ఆగమశాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా చేపడతామని, భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవస్థానం చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. పొలతల క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర ఉందని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చొరవతో దేవస్థానం అభివృద్ధికి బలమైన పునాది పడిందని, స్థానిక ప్రజల సహకారంతో ఈ క్షేత్రాన్ని రాష్ట్రస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ

రావులపాలెం (బీఎన్ఎస్ )జూలై :25కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామంలో సీఆర్సీవద్ద కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా నాయకులు ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలు, సామాజిక న్యాయం కోసం చూపిన అంకితభావం, విలువలతో కూడిన రాజకీయ జీవితం చిరస్మరణీయమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

అనంతరం ముద్రగడ పద్మనాభం మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ సభలో పాల్గొన్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అందరూ కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఫలించిన సామాజిక సమరసత వేదిక పోరాటం

నక్కల (ST-32) కమ్యూనిటీకి సామాజిక సమరసత వేదిక కృషితో గొప్ప విజయం

జూలై 17న సామాజిక సమరసత వేదిక సభ్యులు, గిరిజన ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ గారిని కలిసి నక్కల కమ్యూనిటీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

ఆ వినతిపత్రంపై గవర్నర్ గారి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టిన అధికారులు, జూలై 24న సిద్ధిపేట జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత ఎంఆర్ఓ (MRO) ద్వారా అర్హులైన నక్కల (ఎస్టీ-32) కమ్యూనిటీ సభ్యులకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు.

ఈ విజయం వెనుక సామాజిక సమరసత వేదిక గత మూడు సంవత్సరాలుగా చేసిన నిరంతర కృషి ఉంది. జిల్లా కలెక్టర్ నక్కల కమ్యూనిటీ వారి ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానం, రీతిరివాజులను సమగ్రంగా పరిశీలించి, వారు నిజంగా నక్కల (ST-32) షెడ్యూల్డ్ ట్రైబ్ కమ్యూనిటీకి చెందినవారేనని నిర్ధారిస్తూ నివేదిక సమర్పించారు. దాని ఆధారంగానే ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి.

ఈ పరిణామం నక్కల కమ్యూనిటీకి రాజ్యాంగబద్ధమైన హక్కులు అందే దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగుగా నిలిచింది.



# కనీస సేఫ్టీ సౌకర్యాలు లేని మైనింగ్ కంపినిల పై చర్యలు తీసుకోవాలి సిఐటియు జిల్లా కార్యదర్శి పంచేటి, శ్రీనివాసులు డిమాండ్



నెల్లూరు జిల్లా సైదాపురం (బి.యన్.యస్):–నెల్లూరు జిల్లాలోని సైదాపురం మండలంలో అనేక మైనింగ్ కంపెనీలు నడుస్తున్నాయి ఈ కంపెనీల్లో కనీస నిబంధనలు పాటించకుండా కార్మికులు దగ్గర పెట్టి చాకిరి చేపిస్తూ వాళ్ల జీవితాలతో చలగాటం వాడుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి పంచాయతీ శ్రీనివాసులు మండిపడ్డారు ఈ సందర్భంగా రాధాకృష్ణ మైనింగ్ కంపెనీ కార్మికులతో మాట్లాడితే ఈ కంపెనీలో సుమారు 300 మంది పైగా కార్మికులు పనిచేస్తున్నారు పనిచేస్తున్న కనీస సదుపాయాలు కూడా అందించకుండా వెట్టి చాకిరి చేస్తున్నారని తెలియజేశారు ఇంతమంది కార్మికులకు సేఫ్టీ షూస్ , ఇండస్ట్రియల్ సేఫ్టీ, గ్లౌజులు, డ్రెస్, అలాగే హెల్మెట్, ఇలాంటివి ఏ ఒక్కటి ఈ ఫ్యాక్టరీ నందు ఉపయోగించట్లేదని సిఐటియుగా కార్మికులతో మాట్లాడినప్పుడు అక్కడ కొంతమందికి గాయాలు కూడా అయ్యాయని నిబంధనల ప్రకారం మైనింగ్ కంపెనీల నుండి ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు వైద్య ఉచితంగా అందించాలి కానీ కేవలం ఆర్ఎంపీ డాక్టర్ దగ్గర మాత్రమే తాత్కాలికంగా వైద్యం అందించడాన్ని ఖండిస్తున్నామని తెలియజేశారు ఇప్పటికైనా సైదాపురం చుట్టుపక్కల నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న మైనింగ్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.

# ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించిన ఎరుకల సంఘం



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జిల్లా పిట్లంలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్లం గంగారాం, బాలయ్య, చిన్న నారాయణ శీను పాటు ఎరుకల సంఘ సభ్యులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వానికి చిరునామా డీటీఓ దేవిశెట్టి శ్రీనివాసరావు

## దత్తత గ్రామంలో దివ్యాంగ కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా రవాణాధికారి

పి. గన్నవరం (బీఎన్ఎస్ )జూలై: 25 కోనసీమ జిల్లా పి. గన్నవరం మండలం కఠారులంక గ్రామం లో మానవత్వమే మహోన్నత సేవ అనే భావనతో సామాజిక బాధ్యతను చాటుకుంటూ జిల్లా రవాణాధికారి (డీ.టీ.ఓ) దేవిశెట్టి శ్రీనివాసరావు మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. పి4 కార్యక్రమం స్ఫూర్తితో దత్తత తీసుకున్న కఠారులంక గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొమ్మన చిన సత్యనారాయణ కుటుంబాన్ని



నేడు ఉదయం ఆయన స్వయంగా సందర్శించి పరామర్శించారు.

కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేసి అండగా నిలిచారు. ఇటీవల కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న పెద్ద కుమార్తె, దివ్యాంగురాలు మంజుశ్రీ వెంకట మహాలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆమెకు ధైర్యం చెప్పారు.



ఇటీవలే తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన డీ.టీ.ఓ, వారికి ఎలాంటి కష్టాలు వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబానికి తిండికి, బట్టకు ఎలాంటి లోటు లేకుండా చూడడమే తన ఆకాంక్ష అని తెలిపారు. అలాగే పెద్ద కుమార్తె కాలేజీ విద్యకు ఎటువంటి ఆటంకం రాకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఫోన్ ద్వారా తనకు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు సూచించిన ఆయన, ఈ పిల్లలను ఇరుగుపొరుగు వారు కూడా తమ కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ అధికారిగా తన విధులతో పాటు మానవతా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు సేవాభావాన్ని స్థానికులు ప్రశంసించారు.

# టాయిలెట్‌కు వెళ్లి అదృశ్యం.. ట్రాక్ పక్కన మహిళ మృతదేహం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : కామారెడ్డి వద్ద ఘటన

కామారెడ్డి సమీపంలో రైలు ప్రయాణంలో అదృశ్యమైన మహిళ ట్రాక్ పక్కన మృతదేహంగా కనిపించిన ఘటన విషాదం కలిగించింది. రైల్వే ఎస్ఐ లింబాద్రి తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్‌కు చెందిన చంద్రకళ కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి దర్శనం ముగించుకుని కృష్ణ ఎక్స్‌ప్రెస్‌లో స్వగ్రామానికి తిరుగు ప్రయాణమవుతోంది. మార్గమధ్యంలో టాయిలెట్‌కు వెళ్లిన ఆమె ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కామారెడ్డి సమీపంలోనీ 512 /24-513-01రైల్వే ట్రాక్ పక్కన ఆమె మృతదేహాన్ని గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ లింబాద్రి తెలిపారు.



# కేంద్రమంత్రి రాజీనామా విద్యార్థుల పోరాట విజయం.




నీట్ ఇతర ప్రవేశ పరీక్షల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి రాజీనామా చేసిన సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నగర కమిటీ ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాట విజయమన్నారు. ఢిల్లీ కేంద్రంగా జరిగిన విద్యార్థుల ఉద్యమానికి దేశవ్యాప్తంగా విద్యార్థులు, ప్రజలు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని హితవు పలికారు. ఎన్.టీ.ఏ ను వెంటనే రద్దు చేయాలన్నారు. నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించాలన్నారు. నీట్ లీకేజీ తో మనస్థాపం చెంది చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పోరాటాలే మార్గమని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.

ఈ ప్రెస్ మీట్ లో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కే.గణేష్ టీయూసీఐ జిల్లా నాయకులు బెల్లాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# స్పేస్ ప్రాంగణంలో ఆత్మీయ వాతావరణం లో అధ్యయన వీక్



హైదరాబాద్: అధ్యయన వీక్ వేడుకలలో భాగంగా, శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్, బండ్లగూడ జాగీర్ లోని ఆంగ్ల విభాగం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న యువ పాఠకులను మరియు ఆశావహ రచయితలను ప్రోత్సహించే లక్ష్యంతో "మీట్ ది ఆథర్" అనే స్ఫూర్తిదాయక సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలు, ఉత్సాహవంతులైన విద్యార్థులు మరియు SVIS యువ రచయితలు పాల్గొని పఠనం మరియు రచన యొక్క ప్రాముఖ్యతపై సుసంపన్నమైన చర్చ జరిపారు.

రాజారెడ్డి , సహ సంయోజక్, పూర్వ విద్యార్థి పరిషత్, దక్షిణ మధ్య క్షేత్ర, విద్యాభారతి, 9 మరియు 10 తరగతుల విద్యార్థులను ఉద్దేశించి "హౌ రైటింగ్ కెన్ లీడ్ ఎ స్టూడెంట్ టు సక్సెస్" అనే అంశంపై ప్రసంగించారు. తన మేనమామ ఇచ్చిన పది పుస్తకాలతో మొదలైన తన ప్రయాణం, 800కి పైగా పుస్తకాల గ్రంథాలయంగా ఎలా ఎదిగిందో ఆయన పంచుకున్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పది నిమిషాలు తమ పరిశీలనలు, సామాజిక సమస్యలు మరియు ఆలోచనలను రాయడానికి కేటాయించాలని సూచించారు.

జయదేవన్ బాలకృష్ణన్ , ఒక AI కంపెనీలో మేనేజర్ మరియు జాతీయ స్థాయి అవార్డు గెలుచుకున్న రచయిత, 6 నుండి 8 తరగతుల విద్యార్థులతో సంభాషించారు. బిజీగా ఉండే వృత్తిపరమైన జీవితం ఉన్నప్పటికీ, ఆయన ప్రతిరోజూ ఒక గంట సమయాన్ని రచనకు కేటాయిస్తారు. ప్రపంచాన్ని నిశితంగా గమనించి, తమ ఉత్సుకతను రేకెత్తించే విషయాలను రాసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భగవద్గీత గురించి ప్రస్తావిస్తూ, దాని శాశ్వత జ్ఞానం రచన ద్వారా ప్రపంచానికి అందించబడిందని తెలిపారు.

కార్యక్రమం బ్రహ్మనాద పారాయణంతో ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ ౯. రమ విశ్వనాథన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, విద్యార్థులలో జీవితకాల పఠన అలవాటును పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. కృతజ్ఞతా గుర్తుగా అతిథులకు మొక్కలను అందజేశారు. ఆంగ్ల విభాగాధిపతి గోకిలన్ Scattered Thoughts పుస్తకాన్ని రాజారెడ్డి కి అందజేశారు.

సాహిత్య ప్రతిభకు గుర్తింపుగా SVIS యువ రచయితలు శ్రీయాన్ (6వ తరగతి), ప్రాంజలి (10వ తరగతి), మరియు శ్రీనిధి (10వ తరగతి) లను జయదేవన్ బాలకృష్ణన్ జీ మరియు రాజా రెడ్డి జీ సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే మార్గం

### విద్యార్థుల పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్

దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి రైతులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల ఐక్య పోరాటాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఇదే విధంగా రైతులు ఢిల్లీలో సాగించిన చారిత్రాత్మక ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిందని గుర్తు చేశారు. రైతాంగం కూడా కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమిస్తే శాశ్వత హక్కులను సాధించుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. రైతు సాగు ప్రారంభించినప్పటి నుంచి పంట ఉత్పత్తి, నిల్వ, రవాణా, కొనుగోలు, గిట్టుబాటు ధర వరకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకునేలా చట్టబద్ధమైన హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాసంఘాలు కలిసి పోరాడినప్పుడే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని సోమిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం

నిజామాబాద్, నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్ లకు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.



హైకోర్టు న్యాయమూర్తులు ముందుగా స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి జీవీఎన్.భరత లక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, సీ.పీ, అదనపు కలెక్టర్ తదితరులతో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 25:

కమలాపురం నగర పంచాయతీలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు మరియు సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకొని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని తెలిపారు. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో వైద్య సిబ్బంది జాగ్రత్తగా తమ, తమ విధులకు హాజరై హాస్పిటల్ కి వచ్చిన రోగులపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# ప్రతి పనిపై శ్రద్ధ వహించాలి

## -అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..

నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రతి పనిపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శ్రద్ధ వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సూచించారు.నిజామాబాద్ నగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం పబ్లిక్ హెల్త్ ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.60 కోట్లతో ప్రారంభమైన పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు కేటాయించారని త్వరలోనే అన్ని డివిజన్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిపై సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే నూతన పనులపై ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలని సూచించారు.

ప్రధానగా నగరంలోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి వరకు రూ.30 కోట్లతో రోడ్డు ప్రతిపాదించామన్నారు. అలాగే ఆర్ యూబీ ల నిర్మాణానికి రూ.60 కోట్లు, నాందేవ్ వాడ వంతెన పొడిగింపునకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా అమృత్ 2 కింద మంజూరైన యూజీడీ పనుల్లో వేగం పెరిగిందని తెలిపారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, డీఈ యోగేందర్, ఏఈ శంకర్, యూ జీ డీ ప్రాజెక్ట్ మేనేజర్ జయశంకర్, ఆర్ అండ్ బి అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# రమణేశ్వరంలో ఆధ్యాత్మిక అద్భుతం


## సిద్ధ గురు మౌన దీక్షా హోమంలో సాక్షాత్కరించిన పరమశివుడు, అమ్మవారు

**ఘనంగా సాగుతున్న 'మౌన ధ్యాన తపో దీక్ష'**
**హవనంలో దర్శనమిచ్చిన శివుడు, అమ్మవారు,**
**షిర్డీ సాయిబాబా, వారాహి అమ్మవారు**
**ఆధ్యాత్మిక అద్భుతాన్ని చూసి పరవశించిన భక్తులు**
**కిటకిటలాడుతున్న రమణేశ్వర పుణ్యక్షేత్రం**



రమణేశ్వరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన రమణేశ్వరంలో ఆధ్యాత్మిక పరవశం ఆకాశాన్ని తాకుతోంది. క్షేత్ర పీఠాధిపతి సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి ఆచరిస్తున్న 'మౌన ధ్యాన తపో దీక్ష' నేపథ్యంలో ఆశ్రమంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక నిష్ఠతో ప్రత్యేక పూజలు, హోమాలు కొనసాగుతున్నాయి. లోక కల్యాణార్థం సిద్ధ గురు స్వీకరించిన ఈ మౌన దీక్షతో రమణేశ్వర క్షేత్రమంతా దివ్యమైన తపోశక్తితో విరాజిల్లుతోంది.

ఈ తపో దీక్షా కాలంలో భాగంగా ఆశ్రమ ప్రాంగణంలో నిత్యం నిర్వహిస్తున్న విశేష హవనం సమయంలో ఒక అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం ఆవిష్కృతమైంది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల జప నినాదాల మధ్య సాగుతున్న హోమ గుండంలో దేవతా మూర్తులు సాక్షాత్కరించడం



అక్కడ ఉన్న వేలాది మంది భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ అద్భుత దృశ్యం క్షేత్రంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.

హోమం తీవ్ర రూపం దాల్చిన సమయంలో, ఎగిసిపడుతున్న యజ్ఞ జ్వాలల్లో సాక్షాత్తు పరమశివుడు, జగన్మాత అయిన అమ్మవారి దివ్య రూపాలతో పాటు షిర్డీ సాయిబాబా, మహా శక్తి స్వరూపిణి శ్రీ వారాహీ అమ్మవారి ఆకృతులు ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి. యజ్ఞ గుండం నుంచి వెలువడిన దివ్య కాంతులు, శివుడు, అమ్మవారితో పాటు బాబా మరియు వారాహి అమ్మవారి ప్రతిరూపాలుగా రూపాంతరం చెందడం చూసి భక్తులు మైమరచిపోయారు. గురుదేవుల తపోశక్తికి, నిష్ఠకు దేవతా మూర్తులు ప్రసన్నులై ఇలా దర్శనమిచ్చారని ఆశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ అద్భుత దృశ్యాన్ని కళ్లారా చూసిన భక్తులు భక్తిపారవశ్యంతో "ఓం నమః శివాయ", "జై జై భవాని", "జై సాయిరామ్", "జై జై వారాహి", "జై జై సిద్ధ గురు" అంటూ చేసిన నామస్మరణలతో రమణేశ్వర ప్రాంగణం మారుమోగిపోయింది. సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి చేపట్టిన మౌన ధ్యాన తపో దీక్ష ఎంతటి మహిమాన్వితమైనదో ఈ దైవిక సంఘటన రుజువు చేసిందని, ఇది సాక్షాత్ దైవ సంకల్పమని స్థానిక భక్తులు, సాధకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి సంపూర్ణ మౌనంలో ఉంటూ నిరంతర ఆత్మ ధ్యానంలో గడుపుతున్నారు. బాహ్య సంభాషణలు పూర్తిగా విరమించి, కేవలం తపో సాధనలోనే లీనమయ్యారు. గురుదేవుల ఈ మౌన సమక్షంలో ప్రార్థనలు చేయడం వల్ల తమ మనస్సుకు ఎనలేని ప్రశాంతత లభిస్తోందని, నిత్య జీవితంలో పడుతున్న మానసిక ఒత్తిళ్లు సమసిపోతున్నాయని ఆశ్రమానికి వస్తున్న భక్తులు వెల్లడిస్తున్నారు.

నలుమూలల నుంచి రమణేశ్వరానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. విశేష పూజలు, రుద్రాభిషేకాలు, చండీ హోమాలు మరియు వారాహి సహస్రనామ అర్చనలు నిరంతరాయంగా జరుగుతున్నాయి. హోమ గుండం నుంచి ప్రసరిస్తున్న పవిత్ర ధూపం, వేద మంత్రాల ధ్వనులు ఆశ్రమ వాతావరణాన్ని ఒక దివ్యమైన లోకంగా మార్చివేశాయి.

దేవతా మూర్తుల సాక్షాత్కారం మరియు గురుదేవుల తపో దీక్ష కారణంగా రమణేశ్వరం క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో ఆశ్రమ కమిటీ ప్రతి ఒక్కరికీ సులభంగా దర్శనం లభించేలా, ధ్యానంలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాద వితరణ మరియు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు.

ఈ సుదీర్ఘ తపస్సు పూర్తి చేసుకుని సిద్ధ గురు మౌనాన్ని వీడిన అనంతరం ఇచ్చే అనుగ్రహ భాషణం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులు, భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

